ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐఏఎస్ – శ్రీమతి ఎం. పద్మ, ఐఏఎస్ (2004) – అదనపు విధుల భత్యం మంజూరు- ఉత్తర్వులు – జారి .

సాధారణ పరిపాలన (అతి గోపనియం .ఏ) శాఖ

జి ఓ ఆర్ టి సంఖ్య478. తేది:06.03 .2019.

క్రింది వాటిని పరిశీలించండి:-

1. జి.ఓ.ఆర్.టి. సంఖ్య. 1867, సాధారణ పరిపాలన (ఎస్. సి. ఏ) శాఖ, తేది: 10.08.2018.
2. శ్రీమతి. ఎం. పద్మ, ఐఏఎస్ (2004), కమీషనర్, దేవాదాయ శాఖ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (FAC), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ వారి లేఖ తేది .13.02.2019.

***

ఉత్తర్వులు -:

పై సూచిక 1 మరియు 2 లో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఎఫ్. ఆర్. నియమము 49 మరియు 13 (బి), అఖిల భారత సర్వీసులు (వేతన) నియమాలు, 2016 ప్రకారం, శ్రీమతి ఎం. పద్మ, ఐ.ఏ.ఎస్ (2004), కు తన ప్రస్తుత విధులైన కమీషనర్, దేవాదాయ శాఖ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ పదవి యొక్క అదనపు విధులను నిర్వహించినందులకు గాను అదనపు విధుల భత్యంను తేది 29.08.2018 నుండి 26.11.2018 వరకు గల 90 రోజుల కాలానికి గాను ఆమె వేతన చెల్లింపులో 1/5 వ వంతున మరియు తేది 27.11.2018 నుండి 31.01.2019 వరకు గల 66 రోజుల కాలానికి గాను ఆమె వేతన చెల్లింపులో 1/10 వ వంతున మంజూరు చేయడమైనది.

2. శ్రీమతి ఎం. పద్మ, ఐఏఎస్ (2004) యొక్క జీతం మరియు అదనపు వేతనముల మొత్తం నెలకు రూ.2,25,000/- లకు మించకూడదు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ప్రతి:-

శ్రీమతి ఎం. పద్మ, ఐఏఎస్ (2004) , కమీషనర్, దేవాదాయ శాఖ.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ

ఇందలి ప్రతి :

రెవిన్యూ (ధర్మాదాయ మరియు దేవాదాయ) శాఖ.

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

విడి ప్రతి / స్టాక్ ఫైల్

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)